
ఖమ్మంమయూరిసెంటర్: మంత్రి శ్రీనివాసరెడ్డికి రాఖీ కడుతున్న మాజీ జెడ్పీటీసీ బొర్రా ఉమాదేవి


కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో దుర్గాప్రసాద్‌కు, మాజీ ఎమ్మెల్సీ బాలసానికి రాఖీలు కడుతున్న మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఇతర మహిళలు


ఖమ్మంఅర్బన్: అన్నం ఆశ్రమంలో అనాథలకు రాఖీలు కడుతున్న దృశ్యం


కామేపల్లి: ప్రధాని మోదీ చిత్రపటానికి రాఖీ కడుతున్న వృద్ధ మహిళలు


తిరుమలాయపాలెం: పిండిప్రోలులో..

అనుబంధం కలకాలం..

ఘనంగా రక్షబంధన్ వేడుకలు

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. అక్కచెల్లెళ్లు సోదరుల అనుబంధం మరింత బలపడేలా రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. తమతో సోదర బంధం కలకాలం నిలవాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఆలయాల్లో పూజలు చేశారు. పలువురు సోషల్ మీడియా వేదికగా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాఖీకి వచ్చిపోయే వారితో, దుకాణాల వద్ద సందడి నెలకొంది.
– సాక్షి నెట్‌వర్క్


ఖమ్మంవ్యవసాయం: అక్కాచెల్లెళ్లతో డీఏఓ ధనసరి పుల్లయ్య రక్షాబంధన్ వేడుక


ఖమ్మంలో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు రాఖీ కడుతున్న సోదరి బుర్రి ఇందిర


కూసుమంచి: కస్తూర్బాలో రాఖీలు కడుతున్న విద్యార్థినులు


నేలకొండపల్లి: ఆరెగూడెంలో రాఖీ కట్టుకుంటున్న అక్కాచెల్లెలు


ఖమ్మంమయూరిసెంటర్: కార్పొరేటర్ రాపర్తి శరత్‌కు రాఖీ కడుతున్న మేయర్ పునుకొల్లు నీరజ


కామేపల్లి: పండితాపురంలో సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి


ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ రాష్ట్ర నాయకుడు గల్లా సత్యనారాయణకు రాఖీ కడుతున్న వ్యవసాయ శాఖ అధికారిణి సరిత

అయ్యో.. పండుగ పూట


బస్ నుంచి కింద పడి గాయపడిన మహిళ

రాఖీ పండుగ ఓ మహిళకు చేదు అనుభవాన్ని మిగిల్చింది. సోదరులకు రాఖీ కట్టేందుకు మహిళలు పుట్టిళ్లకు బయలుదేరారు. దీంతో బస్‌లన్నీ రద్దీగా మారాయి. ఇదే క్రమంలో ఓ మహిళ ఫుట్‌బోర్డుపై ప్రయాణిస్తుండగా.. మయూరిసెంటర్ బ్రిడ్జి వద్ద అదుపు తప్పి కింద పడడంతో అదే బస్ టైర్ కాలిపైకి ఎక్కడంతో తీవ్ర గాయమైంది. బాధతో విలవిలలాడుతుండడంతో స్థానికులు సపర్యలు చేశారు. ఆ తర్వాత ఆస్పత్రికి తరలించారు. – సాక్షి ఫొటోగ్రాఫర్

సెల్ఫీ విత్ రాఖీకి

అనూహ్య స్పందన

సోదర బంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను జిల్లా వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. అన్నా, తమ్ముళ్లకు రాఖీలు కట్టేందుకు ఆడపడుచులు పుట్టింటికి రావడంతో పల్లె, పట్టణాలు కళకళలాడాయి. కాగా, సాక్షి ఆధ్వర్యంలో సెల్ఫీ విత్ రాఖీ కార్యక్రమం చేపట్టగా అనూహ్య స్పందన లభించింది. అందులో ఎంపిక చేసిన ఫొటోలను ప్రచురిస్తున్నాం.


ఖమ్మం రిక్కాబజార్‌లో సోదరులకు రాఖీ కడుతున్న సోదరి


ఖమ్మం పాకబండ బజార్‌లో అన్నలకు రాఖీ కడుతున్న చెల్లెలు అవంతిక


జయనగర్ కాలనీలో సోదరుడికి రాఖీ కడుతున్న సోదరీమణులు


ఖమ్మం శ్రీటౌన్ ప్రాంతంలో కృష్ణారావుకు రాఖీ కడుతున్న సోదరి


మామిళ్లగూడెంలో రాఖీ కడుతున్న సోదరీమణులు


శ్రీనివాసనగర్‌లో..


బురహాన్‌పురంలో రాఖీ కడుతున్న చెల్లెలు పద్మావతి


ఖమ్మం బ్రాహ్మణబజార్‌లో సాయికిరణ్‌కు రాఖీ కడుతున్న చెల్లెలు

క్లుప్తంగా

బైక్ ర్యాలీని జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: యువతలో చైతన్యం నింపుతూ డ్రగ్స్, గంజాయి, కొకైన్, గుట్కాలు, మద్యం వంటి మత్తు పదార్థాల నిర్మూలన కోసం ఈనెల 11న నగరంలో పీవైఎల్ ఆధ్వర్యాన నిర్వహించే బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి జిక్కుల భరత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్, గంజాయి మత్తులో పడి యువత అత్యాచారాలు, దొంగతనాలకు ఒడిగడుతున్నారని, మత్తు పదార్థాల నుంచి యువతను కాపాడాలని ఆయన కోరారు.

మహేశ్‌బాబు జన్మదిన వేడుకలు

ఖమ్మంఅర్బన్: సూపర్ స్టార్ కృష్ణ మహేశ్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దేవభక్తుని కిషోర్ బాబు ఆధ్వర్యాన సినీనటుడు మహేశ్‌బాబు జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నదానం చేసి కేక్ కట్ చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు తోట రంగారావు–దమయంతి ఆధ్వర్యాన త్రీటౌన్‌లో మహిళలకు చీరల పంపిణీ చేశారు. నగర అధ్యక్షుడు మునగాల బాలు, కె.వెంకటేశ్వరరావు, నగర గౌరవ అధ్యక్షులు నాగర్జునపు బ్రహ్మం, పులిపాటి సంపత్, గౌతమ్, బుర్రి మోహన్‌రావు, ఎస్.వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులకు మల్టీ సర్వీస్ డే కేర్ సెంటర్


సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ చంద్రమోహన్

ఖమ్మం మామిళ్లగూడెం: వయోవృద్ధులకు మల్టీ సర్వీస్ డేకేర్‌సెంటర్‌ను వీడీఓస్ కాలనీలో ఏర్పాటు చేసినట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ తెలిపారు. శనివారం సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 60ఏళ్లు నిండి ఒంటరిగా ఉన్న వృద్ధులు దీనిలో చేరవచ్చన్నారు. వీరికి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు డాక్టర్ల సౌకర్యం ఉందన్నారు. రోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కార్యాలయం పనిచేస్తుండగా.. ఉదయం టిఫిన్, టీ, పాలు, పండ్లు, బిస్కెట్లు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈనెల 11 నుంచి కార్యాలయం ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి సూర్యప్రకాశరావు, కమిటీ సభ్యులు శ్రీహరి, నర్సయ్య, జెల్లా వెంకటేశ్వర్లు, సత్యనారాయణరెడ్డి, తాతా రాఘవయ్య, అనాశి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద వ్యాఖ్యలు మానుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: గాజాపై ఇజ్రాయిల్ దాడులు చేస్తూ అమాయక చిన్న పిల్లలు, మహిళలు, ప్రజలను ఆకలితో చంపడాన్ని ఖండించాల్సిన బీజేపీ, ఆ పార్టీ నేతలు సంఘీభావం తెలిపిన వారిపైనే ఆరోపణలు, విమర్శలు చేయడం హేయమని అఖిల పక్ష పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఖమ్మంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఎం, సీపీఐ, సీపీఎం(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వరరావు, దండి సురేష్, గోకినేపల్లి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్లదుర్గాప్రసాద్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు కోల లక్ష్మీనారాయణ మాట్లాడారు. అమానుష ఘటనలు ఎక్కడ జరిగినా ఆ ఘటనలపై ముందుగా స్పందించి ఖండించేది ఖమ్మం జిల్లా ప్రజలే అని అన్నారు. ప్రపంచంలో శాంతి నెలకొల్పాలని ఖమ్మంలో నిర్వహించిన ప్రదర్శనను చూసి తట్టుకోలేక బీజేపీ – ఆర్ఎస్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల్లో ఉనికి కోసం అప్పుడప్పుడు జిల్లాకు వచ్చే పొంగులేటి సుధాకర్‌రెడ్డి వివాదస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. చిన్నపిల్లలపై జరుగుతున్న దాడులకు నిరసనగా పాఠశాలల విద్యార్థులు పాల్గొంటే ఆ విద్యా సంస్థలపై వేధింపులకు పాల్పడుతున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అమెరికా – ట్రంప్‌తో బీజేపీ–మోదీ ప్రభుత్వం అంటగాగుతూ దేశాన్ని ఆర్థికంగా దెబ్బతీసిందన్నారు. మోదీ విధానాలతో పొరుగు దేశాలన్నీ సత్సంబంధాలు కోల్పోవాల్సి వస్తుందన్నారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వై.విక్రమ్, మాస్‌లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆవుల అశోక్, సీపీఐ జిల్లా నాయకుడు శింగు నరసింహారావు, న్యూడెమోక్రసీ నాయకుడు సుబాన్ తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి


దరఖాస్తు స్వీకరిస్తున్న వ్యవసాయ శాఖాధికారులు

కూసుమంచి/ఖమ్మంరూరల్/కామేపల్లి/రఘునాథపాలెం: కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని కూసుమంచి, ఖమ్మంరూరల్ ఏఓలు వాణి, ఉపానగేష్, కర్నాటి ఉమామహేశ్వర్‌రెడ్డి, ఖమ్మం ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు కోరారు. ఈ ఏడాది జూన్ 5 లోగా కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఇందుకు అర్హులన్నారు. రైతుల వయస్సు 18 నుంచి 59 ఏళ్ల లోపు ఉండాలని, గతంలో రైతు బీమాకు దరఖాస్తుచేసిన వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి నామినేషన్ ఫారంతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను ఈ నెల 13లోగా ఏఓ కార్యాలయాల్లో అందజేయాలన్నారు. గతంలో దరఖాస్తు చేసిన వారు ఏమైనా పేర్ల మార్పులు, చేర్పులు ఉంటే ఏఈఓలను సంప్రదించి సరిచేసుకోవాలన్నారు. రఘునాథపాలెం మండలంలో 313 మంది రైతులు ఈ పథకానికి అర్హులని ఉమామహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కాగా, కామేపల్లి మండలం పండితాపురంలో ఖమ్మం ఏడీఏ వెంకటేశ్వరరావు రైతుల నుంచి రైతుబీమా దరఖాస్తులను స్వీకరించగా.. కార్యక్రమంలో ఏఓ తారాదేవి, ఏఈఓ భాస్కర్, రైతులు పాల్గొన్నారు.

మండల సమాఖ్యకు.. పెట్రోల్ బంక్ కేటాయింపు


పెట్రోల్ బంక్‌కు కేటాయించిన ఇరిగేషన్ స్థలం

నేలకొండపల్లి: మహిళలకు ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం నేలకొండపల్లిలో పెట్రోల్ బంక్ మంజూరు చేసింది. అడిషనల్ కలెక్టర్ పి.శ్రీజ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు ప్రభుత్వ కార్యాలయాల మధ్య ఇరిగేషన్‌కు సంబంధించిన దాదాపు 10 కుంటల స్థలాన్ని ఎంపిక చేయగా.. బంక్ బాధ్యతలను మదర్ థెరిస్సా మండల సమాఖ్యకు అప్పగించారు. అయితే ఆ స్థలంలో పెట్రోల్ బంక్ కాకుండా ఆడిటోరియం ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అంతేకాక ఈ స్థలంలోనే కొంతమంది చిరు వ్యాపారులు దుకాణాల ఏర్పాటు చేసుకోగా, మరికొంతమంది నివాసం ఉంటుండగా.. వీరిని అక్కడ నుంచి తొలిగించడం అధికారులకు తలనొప్పిగా మారింది.

➡ ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం..

నేలకొండపల్లి: మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని ఆధ్వర్యాన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అంజిని మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యడవల్లి నాగరాజు, మారుతి కోటి, గొలుసు పవన్, లంజపల్లి వీరబాబు, గుండు మహేష్, సాయినవీన్, కైలాసపు గోపి, షేక్ సొందు, అనంతు నాగేందర్‌బాబు, బచ్చలకూరి ప్రతాప్, అప్పన కార్తీక్, కడియాల నరేష్, కాసాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

➡ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం..


వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న వక్తలు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మంలోని గిరిజన భవనంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను గిరిజన అభివృద్ధి శాఖ డీడీ విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. గిరిజన భవనంలో సభ ఏర్పాటు చేయగా.. గిరిజన విద్యార్థులు ఆదివాసీల సంప్రదాయ కళా ప్రదర్శనలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. వక్తలు మాట్లాడుతూ.. గిరిజనులు తమ సంస్కృతి సంప్రదాయాలతో పాటు తమ ఉనికిని కాపాడుకుంటూ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని అన్నారు. గిరిజనులు కులాల వారీగా విభజించకుండా అందరూ కలిసి మెలిసి తమతమ హక్కులను కాపాడుకోవాలన్నారు. అంతక ముందు విద్యార్థులు నగరంలో గిరిజన సంప్రదాయ వేషధారణలతో నగరంలో ప్రదర్శన నిర్వహించారు.

➡ క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవం

ఖమ్మంమయూరిసెంటర్: స్వాతంత్ర్య సంగ్రామంలో క్విట్ ఇండియా ఉద్యమం కీలకపాత్ర పోషించిందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం ఖమ్మంలోని సంజీవరెడ్డి భవనం పార్టీ జిల్లా కార్యాలయం ఆవరణలో క్విట్ ఇండియా ఉద్యమ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జాతీయ జెండాను ఎగురవేశాక ఆయన మాట్లాడారు. డూ ఆర్ డై అనే నినాదంతో 1042 ఆగస్టు 8న మహాత్మాగాంధీ ఈ ఉద్యమాన్ని ప్రారంభించారని పేర్కొంటూ ఆనాటి ఉద్యమ పటిమను

సంక్షిప్తంగా..

ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబి స్వర్ణకుమారి, కాంగ్రెస్ జిల్లా మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు కొత్త సీతారాములు, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్కా శేఖర్‌గౌడ్, జిల్లా మైనారిటీ అధ్యక్షుడు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

➡ 13న క్విట్ ఇండియా దినం పాటించాలి


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈనెల 13న క్విట్ ఇండియా దినం పాటించి వాహన ర్యాలీలను నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా ఖమ్మం జిల్లా కమిటీ తీర్మానించింది. శనివారం ఈమేరకు ఖమ్మం సుందరయ్య భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా ఖమ్మం జిల్లా సమన్వయ కమిటీ సమావేశం జరగగా.. పొన్నం వెంకటేశ్వరరావు, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, కోలేటి నాగేశ్వరరావు, ఎస్‌కె.ఖాసీం, ఎర్రా శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. జాతీయ సార్వభౌమత్వాన్ని రక్షించాలని, కార్పొరేట్ దోపిడీని అరికట్టడానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని, భారతదేశం నుంచి బహుళజాతి కంపెనీలు వెళ్లిపోవాలని, వ్యవసాయ రంగం నుంచి కార్పొరేట్ కంపెనీలు వైదొలగాలని డిమాండ్ చేశారు. రష్యాతో వాణిజ్య సంబంధాలతో సహా భారతదేశాన్ని నిర్దేశించే లక్ష్యంతో అమెరికా ఆర్థిక బలవంతపు చర్యలు చేడుతుందని, ఈ చర్యలన్నింటినీ ముక్తకంఠంతో వ్యతిరేకించాలని నిరసన ప్రదర్శనలలో అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

➡ వైద్యుల సలహాలు పాటించకే ఈర్లపుడి వాసి మృతి

రఘునాథపాలెం: ప్రభుత్వ వైద్య సేవలు, చికిత్సలు నిరాకరించడంతోనే ఈర్లపుడికి చెందిన పొన్నపూల వెంకటేశ్వర్లు మృతి చెందినట్లు మంచుకొండ డాక్టరు బాలకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైరల్‌ఫీవర్‌తో మృతి చెందినట్లు వచ్చిన కథనాలపై స్పందించిన వైద్యాధికారులు మృతుడి ఇంటికి వెళ్లి విచారణ సైతం చేసినట్లు తెలిపారు. గత కొంత కాలం నుంచి అతడి ఆరోగ్యం క్షీణించిందని, గత పది రోజులుగా జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతూ ఆస్పత్రిలో చేర్పించగా..జాండిస్‌గా తేలిందని, హైదరాబాద్‌కు తరలించగా అక్కడ మృతి చెందినట్లు తెలిపారు. వైద్యుల నివేదికలో సైతం డెంగీ వంటి లక్షణాలు లేవని పరిశీలించిన డ్యూటీ వైద్యులు సాయితి తెలిపినట్లు ఆయన చెప్పారు.

➡ అనారోగ్యంతో పాపటపల్లి మాజీ సర్పంచ్..

రఘునాథపాలెం: మండలంలోని పాపటపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వడ్డే సుగుణమ్మ (74) శనివారం అనారోగ్యంతో మృతి చెందగా.. పలువురు సందర్శించి నివాళులర్పించారు. ఆమెకు భర్త జగ్గారెడ్డి, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

➡ గుండెపోటుతో సీపీఎం నేత..

ఖమ్మంఅర్బన్: సీపీఎం సీనియర్ నాయకుడు దొంగల కోటయ్య(67) శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని ఎర్ర జెండా కప్పి, పూలదండలు అర్పిస్తూ సీపీఎం నేతలు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కల్యాణం వెంకటేశ్వరరావు, వై. విక్రమ్, బండి రమేష్, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ, మంత్రి తుమ్మల కుమారుడు యుగంధర్, కార్పొరేటర్లు తదితరులు పాల్గొనగా.. కోటయ్య అంత్యక్రియలను టేకులపల్లిలో అంత్యక్రియలు నిర్వహించారు. కోటయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

➡ ఆర్థిక సాయం అందజేత


మంగాపురంతండాలో ఆర్థిక సాయం అందిస్తున్న చైర్మన్ సీతారాములు

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆర్థిక సాయాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు అందించారు. శనివారం మండలంలోని మోటాపురం, మంగాపురంతండా, రాజేశ్వరపురం, నేలకొండపల్లి తదితర గ్రామాల్లో పలు కుటుంబాలకు రూ.10 వేల చొప్పున అందించి మృతుల కుటుంబాలకు మంత్రి అండగా ఉంటారని పేర్కొన్నారు. అనంతరం భైరవునిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించి త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, శాఖమూరి రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్యా సీతా, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, మట్టా దుర్గారెడ్డి, వెంకటేశ్వర్లు, వీరబాబు, ఉపేందర్, కడియాల నరేష్, మరికంటి రమేష్, గోళ్ల శ్రీనివాసరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

రెజొనెన్స్ శ్రీనగర్‌లో మాక్ పోలింగ్

ఖమ్మం సహకారనగర్: నగరంలోని శ్రీనగర్‌కాలనీ రెజొనెన్స్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు మాక్ పోలింగ్ నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణిలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా ప్రాంగణం అధికారి వేల్పుల విజేత, కార్పొరేటర్ కొత్తపల్లి నీరజలు హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించేందుకు మాక్ పోలింగ్ నిర్వహించటం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి రాఖీ పండుగను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్ ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.